జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ గురువారం 10 సెప్టెంబర్ 2026 సంపుటి : 16 సంచిక : 223 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967


## స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలను

# ఖండిస్తూ కాంగ్రెస్ ధర్నా



### బీఆర్ఎస్ ఎమ్మెల్సీలను సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

### దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను సహించబోమని కాంగ్రెస్ హెచ్చరిక

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్, దళిత నాయకుడు గడ్డం ప్రసాద్ కుమార్‌పై, ఆయన కుటుంబ సభ్యులపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు అనుచిత, అన్‌పార్లమెంటరీ పదజాలంతో వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వైఖరికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు భూమని బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ సెల్ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా రాజ్యాంగబద్ధమైన

- మిగతా 2లో

# బాజిరెడ్డి రాకతో బిఆర్ఎస్ శ్రేణుల్లో జోష్

### బాజిరెడ్డి రాకతో కార్యకర్తలలో నూతనోత్సాహం

### హకీం సేవలకు ప్రజల మద్దతు

**పోతంగల్.**

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఆరోపిస్తూ బిఆర్ ఎస్ ఆధ్వర్యంలో సోమవారం పొతంగల్లో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హాజరై ప్రసంగించారు. ఆయన రాకతో బిఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. పార్టీ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేయగా, పలువురు ఇతర పార్టీలకు చెందిన వారు

- మిగతా 2లో



# గర్గుల్‌లో పారిశుద్ధ్య చర్యలు..

### గడ్డి మందు పిచికారి ప్రారంభం

### శాంతినగర్‌లో కార్యక్రమానికి శ్రీకారం

### గ్రామంలోని అన్ని వీధుల్లో కొనసాగింపు

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో పారిశుద్ధ్య చర్యలను మరింత పటిష్టం చేసే దిశగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గడ్డి మందు పిచికారి కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం గ్రామంలోని శాంతినగర్ ప్రాంతంలో గడ్డి మందు పిచికారి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కలుపు మొక్కలు, అధికంగా పెరిగిన గడ్డి వల్ల ఏర్పడుతున్న సమస్యలను నివారించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ చింతాల దివ్య రవితేజ గౌడ్ తెలిపారు. శాంతినగర్‌లో ప్రారంభమైన గడ్డి మందు పిచికారి కార్యక్రమాన్ని నేడు, రేపు గ్రామంలోని ఇతర వీధులు, ప్రాంతాల్లో కూడా కొనసాగించనున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి ప్రాంతంలో పారిశుద్ధ్య చర్యలు సమర్థవంతంగా చేపట్టాలనే ఉద్దేశంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా గడ్డి మందు పిచికారి చేపట్టనున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చింతాల దివ్య రవితేజ గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలో గడ్డి మందు పిచికారి చేయాల్సిన వీధులు

- మిగతా 2లో





## రాబోయే పండుగల నేపథ్యంలో

# పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

### . . . డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణ కోసం పటిష్టమైన చర్యలు

### . . . డయల్ 112 గురించి ముమ్మరంగా ప్రచారం చేయాలి

### . . . నేరాల నియంత్రణ సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ సాయిచైతన్య

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి) :**

రాబోయే పండుగల నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని , వాహనాల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని , వాహనాల తనిఖీలు సమయంలో సిబ్బంది అలసత్వం పనికిరాదని పోలీసు కమిషనర్ సాయిచైతన్య సూచించారు. బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయిచైతన్య సమగ్ర సమీక్ష సమావేశం పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించగా నిజామాబాద్ డివిజన్ ఏ.సీ.పీ , సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు , ఎస్.హెచ్. ఓ లు , ఎస్సైలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు డ్రగ్స్,గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని , అక్రమ రవాణాలో

- మిగతా 2లో






# అలీసాగర్ ఎత్తిపోతల పథకం కింద కొస్లీ పంప్ హౌజ్ నుండి సాగునీటి విడుదల

### సాగునీరు విడుదల అన్నదాతల ఆనందం

### సాగునీటిని పొదుపుగా వినియోగించాలని సూచన

### ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి

### 53793 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు

**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి**

నిజామాబాద్ జిల్లాలో ఖరీఫ్ లో సాగు చేసిన పంట పొలాలకు సాగునీరు అందించాలన్న రైతుల కోరిక మేరకు .. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిల కృషి ఫలితంగా గుత్పా, అలీ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. ఇటీవల ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడారు.. వరి పంట పొట్ట దశలో ఉన్న నేపథ్యంలో 10 రోజులకు ఒక్కసారి విడతల వారీగా సాగునీరు అందించాలని రైతుల విజ్ఞప్తి మేరకు గుత్ప, అలీ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా నిజాంసాగర్ నుంచి నీటిని విడుదల చేయాలని కోరగా.. మంత్రి సానుకూలంగా స్పందించి అందుకు అవసరమైన ఆదేశాలను అధికారులకు జారీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి లు అలీ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని నవీపెట్ మండలం కొస్లీ పంప్ హౌజ్ వద్ద నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి.. బటన్ నొక్కి నీటిని

- మిగతా 2లో



# ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**తెలంగాణ భాషా వికాసానికి కాళోజి ఎనలేని కృషి**



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల సెప్టెంబర్ 9:** తెలంగాణ యాసే శ్వాసగా జీవించి, ప్రజల గొంతుకగా నిలిచిన ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు మునిరుద్దీన్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేశారని కొనియాడారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతికి విశేష ప్రాధాన్యత కల్పించడంతో పాటు తెలంగాణ భాషను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లిన మహనీయుడని పేర్కొన్నారు. మరణానంతరం తన శరీరాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన కోసం వైద్య విశ్వవిద్యాలయానికి అందించి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. తెలుగు పండితుడు తాడూరి గంగాధర్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజి నారాయణరావు జీవితం, ఆయన సాహిత్యం, ప్రజా ఉద్యమాల పట్ల చూపిన నిబద్ధత విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కాళోజి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాళోజి నారాయణరావు రచించిన కవితలు, ఆయన సాహిత్య విశిష్టత గురించి చక్కగా వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, రాజనర్సయ్య, రాజేందర్, ట్వింకిల్, గంగామోహన్, సమిత, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



**ఏర్గట్ల, ప్రజాజ్యోతి:** మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్దన్ పాల్గొని విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా చాట్ల జనార్దన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం కోమరగిరి కృష్ణచారి, తాళ్లరాంపూర్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నాంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని కలిసిన జీకే తండా వీడీసీ నాయకులు



**ఇందల్వాయి, సెప్టెంబర్ 09,(ప్రజా జ్యోతి ):** నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ భూపతి రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జీకే తండా విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ (వీడీసీ ) ప్రతినిధులు, గ్రామ పెద్దలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తండాలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ సమస్యలపై ఎమ్మెల్యేతో కూలంకషంగా చర్చించారు. గ్రామంలోని ప్రధాన రహదారుల నిర్మాణంతో పాటు తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, ఇతర మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని వీడీసీ సభ్యులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. వినతిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, జీకే తండా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తండా అభివృద్ధికి నిధుల కొరత రాకుండా చూస్తామని తెలపడంతో వీడీసీ నాయకులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీకే తండా సర్పంచ్ శిరీష, మహిపాల్ నాయక్, ఉప సర్పంచ్ రజిత, సుధర్, ఎక్స్ ఎంపిటిసి జమున, పరుశురాం, వి డి సి చైర్మన్ లౌడ్య రెడ్డి, వార్డు సభ్యులు ఆకాష్,వీడీసీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రాబోయే పండుగల నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు




-మొదటిపేజీ తరువాయి

పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు , రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య , హత్యాయత్నం , చోరీలు , మహిళలపై నేరాలు , సైబర్ మోసాలు , డ్రగ్స్ ,గంజాయి అక్రమ రవాణా , పేకాట , గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , షీ టీమ్స్ , ఈగల్ టీమ్స్ , చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు , బస్టాండ్లు , రైల్వే స్టేషన్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు.అలాగే పేకాట , గుట్కా , ఇసుక మరియు ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని , ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ , రికార్డుల నిర్వహణ , స్టేషన్ పరిశుభ్రత మరియు సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి , నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. డయల్ 112 గురించి ప్రజల వద్దకు చేరే విధంగా అనుక్షణం కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ యాదవ్ , సి.సి.ఆర్.బి ఎ.సి.పి గురునాయుడు , సి.సి.ఆర్బి ఇన్స్పెక్టర్ అంజయ్య , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , సీ.ఐ లు, ఎస్ హెచ్ఓలు, ఎస్సైలు , ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 44 వ జాతీయ రహదారిపై లారీ బోల్తా పడిన ఘటన

**చుట్టుపక్కల గ్రామాల కలకలం రేపింది.**



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 9** ఇంధల్వాయి మండలం చంద్రాయన్ పల్లి శివారులో చోటుచేసుకుంది... తెల్లవారుజామున మూడు గంటల సమయంలో హైదరాబాద్ నుండి నిజామాబాద్ వైపు భారీ లోడ్ తో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా కొట్టింది... దీంతో 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది... లారీ డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు... ఈ రోడ్డు ప్రమాదానికి కారణం రోడ్డు మరమ్మత్తులలో భాగంగా వన్ సైడ్ వాహనాలను రాకపోకలను కొనసాగించడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానికులు పేర్కొన్నారు... నాలుగు గంటల నుండి ట్రాఫిక్ జాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు... టోల్ ప్లాజా సిబ్బంది పోలీసులు క్రేన్ల సహాయంతో లారీని పక్కకు జరిపి జాతీయ రహదారిని క్లియర్ చేశారు


# గడ్కోల్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత

**దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే భర్త రఫ్ చేయాలి**



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వేల్పూర్ గంగారెడ్డి మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీ ప్రారంభం సమయంలో దళిత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పదవి నుండి వెంటనే భర్త రఫ్ చేయాలని అలాగే అసెంబ్లీ స్పీకర్ కు క్షమాపణ కోరాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి, సంద్ర శంకర్, మాజీ ఎంపిటిసి లింబాద్రి, తలారి హేమంత్,కొమ్మేటి గంగాధర్,వేల్మ భానుచందర్ రెడ్డి, అఖిల్,కోచర్ గంగారెడ్డి, లింగంపల్లి పోచయ్య, జేసీ బాలయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఏర్గట్ల--బట్టాపూర్ రోడ్డుపై గుంతల పూడ్చివేత



**ఏర్గట్ల, ప్రజాజ్యోతి:** ఏర్గట్ల--బట్టాపూర్ ఆర్అండ్‌బీ రహదారిపై ఏర్పడిన గుంతలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియడంతో గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించారు. ఈ మేరకు బుధవారం రహదారిపై ఏర్పడిన గుంతలను గ్రామపంచాయతీ సిబ్బందితో పూడ్చివేయించినట్లు ఏర్గట్ల గ్రామ సర్పంచ్ ఉపేందర్ రెడ్డి తెలిపారు. గుంతల కారణంగా వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో తాత్కాలికంగా గుంతలను పూడ్చివేసినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. రహదారిపై పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఆయన కోరారు.

# ఏర్గట్లలో 45 రోజుల మండల స్థాయి సమీక్ష సమావేశం



**ఏర్గట్ల, ప్రజాజ్యోతి:** ఏర్గట్ల మండల కేంద్రంలో బుధవారం 45 రోజుల మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి శివకృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వ్యవసాయ, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఐకేపీ, వెటర్నరీ, ఐసీడీఎస్ తదితర శాఖలకు సంబంధించిన 45 రోజుల ప్రగతి నివేదికలను అధికారులు సమావేశంలో చదివి వినిపించారు. ఆయా శాఖల ప్రగతి, అమలు చేస్తున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.

సమావేశంలో సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. మండల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. డిప్యూటీ తహసీల్దార్, వ్యవసాయ శాఖ అధికారి, ఐసీడీఎస్ సూపర్వైజర్, ఏపీఎం, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలపై ఎస్ఐకి బీఆర్ఎస్ ఫిర్యాదు

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల, సెప్టెంబర్ 9:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై షాద్‌నగర్ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఎర్గట్ల మండల బీఆర్ఎస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రాజపూర్ణానందం ఆధ్వర్యంలో బుధవారం ఏర్గట్ల పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐకి ఫిర్యాదు పత్రం అందజేశారు. కేసీఆర్ మరణాన్ని కోరుకుంటున్నట్లు బహిరంగంగా మాట్లాడటం బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధికి తగదని బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే అవకాశం ఉందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు ఏర్పడవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఐని కోరారు. అలాగే కేసీఆర్ నివాసం వద్ద భద్రతను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్గట్ల మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అలీసాగర్ ఎత్తిపోతల పథకం కింద కొస్లీ పంప్ హౌజ్ నుండి సాగునీటి విడుదల

-మొదటిపేజీ తరువాయి



విడుదల చేశారు. కాగా నవీపేట్, రేంజల్, ఎడపల్లి, నిజామాబాద్ రూరల్ , డిచ్ పల్లి, మాక్లూర్, 6 మండలాల పరిధిలోని సుమారు 53793 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. 10 రోజుల పాటు 540 క్యూ సెక్కుల నీటిని విడుదల చేయనున్నారు. దీంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తూ.. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో అన్నదాతలు సాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం సాగునీటిని విడుదల చేస్తోందని పేర్కొన్నారు. ఎక్కడ కూడా లీకేజీ సమస్యలు లేకుండా చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,రాష్ట్ర గీత పారిశ్రామిక కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, తాహెర్ బిన్ హందాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన సేవలకోసమే స్మార్ట్ రేషన్ కార్డులు..

ఎమ్మెల్యే సహకారంతో అదనపు కార్డుల కోసం కృషి చేస్తాం

చెలిమెల శ్రీనివాస్ - ధర్పల్లి సర్పంచ్



**ధర్పల్లి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 9** పారదర్శకమైన సేవలు అందించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిందని ధర్పల్లి సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ తెలిపారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డుల ప్రత్యేకత గురించి ఆయన (ప్రజా జ్యోతి) కి వివరించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కనీసం ఆహార భద్రత కార్డులు ఇవ్వకుండా కాగితాలతోనే సరిపెట్టిందని ఆయన ఆరోపించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా పంపిణీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు ఇందులో భాగంగానే ఎలాంటి అక్రమాలకు చోటు లేకుండా తగిన చర్యలు చేపట్టిందని అన్నారు నిరుపేదల బియ్యం పక్కదారి పట్టకుండా ఉండాలనే ఉద్దేశంతో భద్రతాపరంగా నాణ్యతతో కూడిన స్మార్ట్ కార్డులను రూపొందించిందని అన్నారు కార్డుపై ఉన్న ప్రత్యేక డిజిటల్ క్యూఆర్ కోడ్ లో లబ్ధిదారుల కుటుంబ సభ్యుల వివరాలు నిక్షిప్తం అయి ఉంటాయని తెలిపారు అలాగే ఈ కార్డు వల్ల డీలర్లకు సైతం రేషన్ సరుకులు పంపిణీ చేయడం సులభతరం అవుతుందని కార్డు ప్రత్యేకతను వివరించారు స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా ప్రతి లబ్ధిదారుకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం దశలవారిగా కొత్త రేషన్ కార్డులు అందజేస్తుందని తెలిపారు ఎమ్మెల్యే భూపతిరెడ్డి సహకారంతో అదనపు రేషన్ కార్డులు మంజూరు కోసం కృషి చేస్తానని తెలిపారు

# బాజిరెడ్డి రాకతో బిఆర్ఎస్ శ్రేణుల్లో జోష్.

-మొదటిపేజీ తరువాయి

టిఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు.

ఈ కార్యక్రమంలో పోతంగల్ తో పాటు ఆయా గ్రామాల నుంచి బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో పోతంగల్ మండలంలో బిఆర్ఎస్ మళ్ళీ ఆదరణ పెరుగుతుందన్న చర్చ స్థానికంగా మొదలైంది.

**డాక్టర్ ఎంఎ హకీం సేవలకు ప్రత్యేక గుర్తింపు**

పోతంగల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో సామాజిక సేవకుడు డాక్టర్ ఎంఏ హకీం కీలకంగా పని చేస్తున్నారని. పార్టీ జెండాను చేతబట్టి గ్రామాల్లో పర్యటిస్తూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంలో హకీమ్ చురుకైన పాత్ర పోషించారు. కుల, మతాలకు అతీతంగా పేదల, బడుగు, బలహీనవర్గాలకు తన వంతు సహాయం చేస్తూ ఆయన ప్రజలకు చేరువయ్యారు. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు, వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు వైద్యసహాయం అందించారు. పేద విద్యార్థులకు చదువుకో వడానికి సహకారం అందిస్తున్నారు. తను చిన్నతనంలో చదువు కోసం తల్లిదండ్రులు పడిన కష్టాలను గుర్తు చేసుకుంటూ నిరుపేద పిల్లలు చదువుకోవడానికి తన వంతు సహాయం చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు హకీం పలుమార్లు పేర్కొన్నారు. ఇటీవల పేద కుటుంబాల్లో పుట్టిన ఆడపిల్లలకు 'హకీం తాత కిట్ ' అందిస్తూ చేస్తున్న సేవా కార్యక్రమం కూడా ప్రజల్లో మంచి స్పందన తెచ్చుకుంది. హకీం సేవా కార్యక్రమాల ద్వారా మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయనకు అభిమానులు, శ్రేయోభిలాషులు ఉన్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సోమవారం జరిగిన బి ఆర్ ఎస్ కార్యక్రమానికి కూడా ఆయన పిలుపుతో పలువురు కార్యకర్తలు, ప్రజలు తరలిరావడం పార్టీపై ఆయనకు ఉన్న పట్టును తెలియజేస్తుందని అలాగే బిఆర్ఎస్ పార్టీ పట్ల ఉన్న అభిమానం, ప్రజలతో ఉన్న అనుబంధం, సేవా కార్యక్రమాలు కలిసి హకీంకు రాజకీయంగాను బలాన్ని చేకూరుస్తున్నాయన్న అభిప్రాయం స్థానికంగా వ్యక్తం అవుతుంది.

# పిల్లలకు ప్రతిరోజూ పౌష్టికాహారం అందించాలి



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ), సెప్టెంబర్ 9:** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లోకని గంగమని గంగారం పాల్గొని చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజూ పౌష్టికాహారం అందించాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలకు గుడ్లు, పాలు, పెరుగు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ ఆర్డిఓ కార్యాలయంలో ఘనంగా ప్రజాకవి కాలోజీ జయంతి వేడుకలు..



**ప్రజాజ్యోతి ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ సెప్టెంబర్09 :** తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, ప్రజాకవి, పద్మవిభూషణ్ కాలోజీ నారాయణరావు జయంతి వేడుకలను బోధన్ పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ విజయకుమారి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ ల చేతుల మీదుగా కాలోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా గొంతుక కాలోజీ తన రచనలు, కవితల ద్వారా నాటి నిజాం నిరంకుశ పాలనపై, అన్యాయాలపై నిరంతరం పోరాడిన ధీశాలి కాలోజీ అని కొనియాడారు. కాలోజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ తెలంగాణ భాషా సంస్కృతులను పరిరక్షించుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో ఏఓ సాయిలు, మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, కౌన్సిలర్ ఆదినారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ముప్కాల్‌లో ఘనంగా శాంతి కమిటీ సమావేశం.

వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి సీఐ జాన్ రెడ్డి.



**ముప్కాల్, ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 9** ముప్కాల్ మండల కేంద్రంలోని జీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ముప్కాల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ గణేష్ మండపాల నిర్వాహకులు, యువకులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ జాన్‌రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని, నిబంధనలకు లోబడి కేవలం అనుమతి ఉన్న సౌండ్ బాక్సులను మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. అధిక శబ్దంతో ప్రజలకు, వృద్ధులకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి గణేష్ మండప నిర్వాహకుడు ఆన్‌లైన్‌లో మండపానికి సంబంధించిన వివరాలను నమోదు చేసుకుని, మండపం ఏర్పాటు చేసిన ప్రదేశం, నిర్వాహకుల వివరాలు తదితర పూర్తి సమాచారాన్ని తప్పనిసరిగా ముప్కాల్ పోలీస్ స్టేషన్‌కు అందించాలని సూచించారు. అదేవిధంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం ఎప్పుడు, ఎక్కడ నిర్వహించనున్నారనే పూర్తి వివరాలను ముందుగానే పోలీసులకు తెలియజేయాలని సీఐ సూచించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసుల సూచనలను పాటించాలని తెలిపారు. వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ సమన్వయంతో, పరస్పర సహకారంతో నిర్వహించి ముప్కాల్ మండలంలో సోదరభావం, భక్తి, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని సీఐ జాన్‌రెడ్డి కోరారు. పోలీసుల సూచనలు, ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ పండుగను విజయవంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది, గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాష దినోత్సవం.

**కాలోజీ సాహిత్య సేవలు చిరస్మరణీయం ఎంఈఓ శ్రీనివాసరావు.**




**కోటగిరి.** తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను బుధవారం కోటగిరి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి శ్రీనివాసరావు కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ భాషకు, సాహిత్యానికి కాళోజీ నారాయణరావు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల భాషలోనే ప్రజల సమస్యలను తన రచనల ద్వారా, కవితల ద్వారా సమాజానికి తెలియజేసిన ప్రజాకవి కాళోజి అని కొనియాడారు. తెలంగాణ యాస, భాష, సంస్కృతిపై ఆయనకు ఉన్న అభిమానం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థులు తెలుగు భాష పై మక్కువ పెంచుకొని, తెలంగాణ సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు కాళోజి జీవిత విశేషాలు, తెలంగాణ భాష గొప్పతనం పై ఉపన్యాసాలు ఇచ్చారు. ఉపాధ్యాయులు కూడా కాలోజీ సాహిత్య ప్రస్తానాన్ని, తెలంగాణ భాషా పరిరక్షణలో ఆయన పాత్రను వివరించారు. విద్యార్థులు ఆలపించిన కవితలు, ప్రసంగాలతో కార్యక్రమం రసవత్తరంగా సాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రజకులకు విశ్వకర్మ యోజన అండ.

**16 మంది లబ్ధిదారులకు వాషింగ్ మిషన్ల పంపిణీ**




**కోటగిరి.** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన లో భాగంగా రజకుల కులవృత్తికి చేయూతని అందించేందుకు కోటగిరి ఉమ్మడి మండలాల పరిధిలో 16 మంది లబ్ధిదారులకు వాషింగ్ మిషన్లను అందజేశారు. కోటగిరి మండల కేంద్రంలోని తపాలా కార్యాలయం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. , ఉమ్మడి మండలాల కు చెందిన లబ్ధిదారులకు గుర్తించి వాషింగ్ మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి కోటగిరి మండల అధ్యక్షుడు వేముల నవీన్ మాట్లాడుతూ కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. సంప్రదాయ వృత్తులను ప్రోత్సహించడంతోపాటు ఆధునిక పరికరాలను అందించడం వల్ల లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. వాషింగ్ మిషన్లు రజకుల జీవనోపాధికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కులవృత్తిని గుర్తించి విశ్వకర్మ యోజన ద్వారా వాషింగ్ మిషన్లు అందించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరికరాలు తమ వృత్తికి ఎంతో ఉపయోగపడతాయని జీవనోపాధికి మరింత తోడ్పడతాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మామిడి సాయి ప్రసాద్, కట్టు రమేష్, మేత్రి శివరాజ్, తపాల సిబ్బంది ప్రేమ్ కుమార్, లక్ష్మణ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీ జ్ఞాన సరస్వతి ప్రభుత్వ సంగీత,నృత్య పాఠశాల ప్రధానాచర్యులుగా లావణ్యలత



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ నగరం లోని సుభాష్ నగర్ లో గల శ్రీ జ్ఞాన సరస్వతి ప్రభుత్వ సంగీత,నృత్య పాఠశాలకునూతన ప్రధానాచార్యులు గా ఎస్.లావణ్యలత పదోన్నతి పై నియమితులయ్యారు. బుధవారం పాఠశాలలో లావణ్యలత బాధ్యతలు స్వీకరించగా, పాఠశాల సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు అందరి సహకారం కావాలని కోరారు.

# ఇందూరు అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి) :** నియోజకవర్గ అభివృద్ధికి సహకరించి నిధులు మంజూరు చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. అసెంబ్లీ లో బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నగర అభివృద్ధి కొరకు స్పెషల్ ఫండ్ రూ. 200 కోట్లు ఇవ్వాలన్నారు. అలాగే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఫార్మసీ కళాశాల మంజూరు చేయాలని కోరారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను దృష్టి పెట్టుకొని ఔటర్ రింగ్ రోడ్ లను మంజూరు చేయాలన్నారు. గతంలోనూ అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రధానంగా ఇందూరులో మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని, కళాభారతి పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలన్నారు. రాజారాం స్టేడియం ఆధునికీకరణ తో పాటు పాత కలెక్టరేట్ మైదానంలో సింథటిక్ ట్రాక్ తో కూడిన స్టేడియం, అలాగే ఇండోర్ స్టేడియం మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇందూరు ఖిల్లా రామాలయం అభివృద్ధి తో పాటు రెవెన్యూ శాఖ నుంచి దేవాదాయ శాఖకు బదిలీ చేయాలన్నారు. జిల్లా జనరల్ ఆసుపత్రిలో మరమ్మత్తులు, మౌలిక సౌకర్యాలకు నిధులు విడుదల చేయాలని, వైద్యులు సిబ్బంది కొరత లేకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా బస్టాండ్ ఆధునికీకరణ పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

# ఇద్దరు కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ జిల్లాలో ఇద్దరు కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందిన వారిని అభినందించిన పోలీసు కమిషనర్ సాయిచైతన్య అభినందించారు. తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశానుసారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇద్దరు కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందడంతో సీపీని కలిసారు. గత కొంతకాలంగా ప్రమోషన్ గురించి ఎదురు చూస్తున్నటువంటి కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుళు ్లగా ప్రమోషన్ పొందిన గణేష్, వినోద్ కుమార్ లకు సీపీ శుభాకాంక్షలు తెలిపారు.

# కారేగాం తాండాలో రూ.70 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి) :** చందూరు మండలంలోని కారేగాం తాండా గ్రామంలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా మంజూరైన సుమారు రూ.70 లక్షల విలువైన సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ డాక్టర్ రామావత్ లాల్ సింగ్ భూమిపూజ నిర్వహించారు. ఈ నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు కూడా శ్రీకారం చుట్టారు. గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపరచి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ కారేగాం తాండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ డాక్టర్ రామావత్ లాల్ సింగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంలో సహకరించిన ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలరాం, జ్యోతి, కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షులు వసంత్ రావు, సంతోష్, సరియా, ప్రేమ్, గ్రామ పెద్దలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## బోధనలో ఫుడ్ సేఫ్టీ దాడులు 05. హోటళ్లను సీజ్ చేసిన అధికారి. జి. నవిత..



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 9..** కమిషనర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ ఆహార భద్రత అధికారి జి.నవితా బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో హోటలను రకాస్ పేటలోని హోటలను టీ పాయింట్లను రెస్టారెంట్లను మండీలు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సోదాల్లో లభ్యమైన 3.5. కిలోల. మాయ నైస్ కుళ్ళిపోయిన టమాటాలు10. కిలోలు. సింథటిక్ రంగులు కలిపిన చికెన్ జిలేబిలను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. తీవ్ర అపరిశుభ్రతతో పాటు ఖీూ×. లైసెన్స్ లేకుండా నడుస్తున్న 5. ఆహార సంస్థలకు మూసివేత నోటీసులు జారీ చేస్తూ లోపాలను సరి దిద్ది నిబంధన ప్రకారం లైసెన్స్ పొందే వరకు వ్యాపారాలను నిర్వహించరాదని ఆహార భద్రత అధికారి. జి నవిత హెచ్చరించారు

## సాలూర ఇసుక దిబ్బే ప్రాణం తీసింది కుటుంబ సభ్యుల ఆందోళన...

**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 9..** సాలూర సాలంపాడు సబ్ స్టేషన్ వద్ద బోర్ర గంగారం మృతి చెందాడు ఇసుక కుప్పను ఢీకొని చనిపోయినట్లు బంధువులు ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవడంలో రెవిన్యూ పోలీసులు విఫలమయ్యారని ఇసుక మాఫియా కు అధికారులకు అండదండలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు న్యాయం జరిగే వరకు ధర్నా కొనసాక్షితమన్నారు

## విజిలెన్స్ దాడులకు నిరాసనగా రైస్ మిల్లర్ల బంద్..



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 9..** బోధన్ పట్టణంలోని రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు సామి రెడ్డి గారి ఆధ్వర్యంలో రైస్ మిల్లర్లు అందరూ కలిసి ముందుగా హనుమాన్ మందిర్ కు వెళ్లి పూజలు చేయించుకున్నారు అనంతరం విజిలెన్స్ ఆఫీసర్ల దాడులకు రేపటినుండి రైస్ మిల్లులను బందు పెడుతూ రైస్ మిల్లుల కిరాయిలు  కట్టలేకపోతున్నాం బియ్యం లారీలను కొనుగోలు వెళ్లడం లేదు మా దగ్గర పనిచేసే వారికి వేతనాలు ఇవ్వాలి క్వింటాల్కు ఇంత అమౌంట్ అంటు చెల్లించాలి పైగా మాపై కేసులు పెడతామని మా రైస్ మిల్లులపై దాడులు చేయిస్తున్నారు సరైన పద్ధతి కాదంటూ రైస్మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు సాంబి రెడ్డి మాట్లాడుతూ మాకు తగిన పరిష్కారం ప్రభుత్వం చేయాలని లేనియెడల మేము కూడా ధర్నాలు చేయాల్సి వస్తుందని ఆయన మాట్లాడారు అదేవిధంగా బలరాం రెడ్డి మాట్లాడుతూ రైస్ మిల్లర్ల పై విజిలెన్స్ ఆఫీసర్ల దాడులు నిర్వహించడం చాలా బాధాకరమని ఇప్పటికే బియ్యం అమ్ముడుపోవడం లేదని మా రైస్ మిల్లు పనిచేసే ప్రతి ఒక్కరికి వేతనాలు చెల్లించాల్సి వస్తుందని ఎంతో ఇబ్బందిగా ఉంటుందని దయచేసి ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి రైస్ మిల్లర్లు మాకు తగిన న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

## ఫత్లాపూర్‌లో రేషన్ కార్డులు, గోడ గడియారాల పంపిణీ.



**మద్నూర్ ప్రతినిధి. 09 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )** ఫత్లాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పద్మిని మారుతి ఆధ్వర్యంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసిన లబ్ధిదారులకు గోడ గడియారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మిని మారుతి, ఉపసర్పంచ్ రాజకుమార్, వార్డు సభ్యులు మల్లికార్జున్, శ్యామల, సురేఖ, గంగాధర్, సర్వర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పద్మ, ఈూా కాశినాథ్, రేషన్ డీలర్ గంగాధర్, గ్రామ యువకులు అన్వార్, సాయికిరణ్తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గర్గుల్‌లో పారిశుద్ధ్య చర్యలు..

-మొదటిపేజీ తరువాయి

లేదా ప్రాంతాలు ఇంకా ఏవైనా మిగిలి ఉంటే వెంటనే గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలియజేయాలని కోరారు. ప్రజల సూచనలు, సహకారంతో గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరమైన వాతావరణంతో తీర్చిదిద్దేందుకు పంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభ మాట్లాడుతూ, గ్రామంలో చేపడుతున్న గడ్డి మందు పిచికారి కార్యక్రమానికి గ్రామ ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పిచికారి కార్యక్రమం జరుగుతున్న సమయంలో ప్రజలు పంచాయతీ సిబ్బందికి సహకరించాలని, తమ ప్రాంతాల్లో ఇంకా పిచికారి అవసరమైతే గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామ ప్రజలు కూడా తమ ఇళ్లు, వీధుల పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని సర్పంచ్, కార్యదర్శి కోరారు. రానున్న రోజుల్లో గ్రామంలో మరిన్ని పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి గర్గుల్ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

## కాలభైరవ సన్నిధిలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

-- చైర్‌పర్సన్‌గా కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి రామ్మూర్తి సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి)** దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయం ను గురువారం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, ప్రభుత్వ అధికారిక ఉత్తర్వుల ప్రకారం బి. వచన్ కుమార్, అపర్ణ, గోగుల సరిత, ప్రేమలతా అగర్వాల్ వారు సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. వీరికి ఆలయ కమిటీ వారు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు చేయించి, ఘనంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, మెంబర్ వచన్ కుమార్, సి డబ్ల్యూ సి మెంబర్ సుజాత, డిపో డిపిఓ స్రవంతి, స్వచ్ఛంద సంస్థల ఎన్జీవో ప్రతినిధులు గిరిజా, ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, సాధన, ఆలయ సిబ్బంది. ఈవో ప్రభు రామచంద్రం గుప్తా పూజారులు శ్రీనివాస్ శర్మ, వంశీకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ సహాయకులు నాగరాజు, భరత్, రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ, రామారెడ్డి జిపిఓ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మద్నూర్ ఏఎంసీ పదవీకాలం మరో 6 నెలలు పొడిగించండి: తీర్మానం!



**మద్నూర్ ప్రతినిధి. 09 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి )** కామారెడ్డి జిల్లా మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రస్తుత పాలకవర్గం పదవీకాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించాలని కోరుతూ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రస్తుత పాలకవర్గం పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించాలని కోరుతూ మార్కెట్ కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. బుధవారం మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయ సమావేశ హల్ లో మార్కెట్ కమిటి చైర్మన్ గొద్మే గావ్ సౌజన్య రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుత మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవీకాలం 2026 నవంబర్ 11తో ముగియనుంది. పాలకవర్గం ఏర్పాటైనప్పటి నుంచి రైతులకు సేవలు అందించేందుకు శాయశక్తులా కృషి చేశామని సభ్యులు పేర్కొన్నారు.అయితే పాలకవర్గం పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో, రైతులకు మరింత సేవ చేసే అవకాశం కల్పించేలా మరో ఆరు నెలల పాటు పాలకవర్గం గడువును పొడిగించాలని సమావేశంలో తీర్మానించారు.

## నీటికుంటలో మునిగి రైతు మృతి

**పొలానికి నీరు అందించేందుకు వెళ్లి విషాదం**

**హసన్‌పల్లి గ్రామంలో విషాదఛాయలు..**

**కేసు నమోదు చేసిన నిజాంసాగర్ పోలీసులు**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** మహమ్మద్‌నగర్ మండలం హసన్‌పల్లి గ్రామానికి చెందిన ఓ రైతు ప్రమాదవశాత్తు నీటికుంటలో మునిగి మృతి చెందిన విషాద ఘటన బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సుంకే సాయిలు (38) తన పొలానికి నీరు అందించేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో హసన్‌పల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సుంకే సాయిలు బుధవారం ఉదయం తన వ్యవసాయ పొలానికి నీరు అందించే పనిలో భాగంగా గ్రామ పరిధిలోని బోయినోళ్ల జాలకుంట తూము వద్దకు వెళ్లాడు. పొలానికి నీరు సక్రమంగా చేరుతుందో లేదో పరిశీలించేందుకు ఆయన నీటిలోకి దిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. సాయిలు నీటిలో మునిగిపోతున్న విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై ఆయనను రక్షించేందుకు ప్రయత్నించారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా పలువురు నీటిలోకి దిగి సాయిలును బయటకు తీసుకొచ్చారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు గుర్తించడంతో అక్కడ విషాద వాతావరణం నెలకొంది.

**కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు**

సాయిలు మృతి చెందిన విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన బాధతో భార్య అనితతో పాటు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. కుటుంబ సభ్యుల రోదనలతో సంఘటనా స్థలం విషాదభరితంగా మారింది. గ్రామస్తులు సైతం సాయిలు మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**పోలీసుల కేసు నమోదు.. దర్యాప్తు ప్రారంభం**

మృతుడి భార్య అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజాంసాగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్న పోలీసులు, సాయిలు మృతి చెందడానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి స్థానికుల నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. పొలానికి నీరు అందించేందుకు వెళ్లిన రైతు తిరిగి విగతజీవిగా రావడంతో హసన్‌పల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. సాయిలు మృతితో ఆయన కుటుంబం తీవ్ర ఆవేదనలో మునిగిపోయింది

## ప్రేమ విఫలమైందని యువకుడి ఆత్మహత్య



**ధర్పల్లి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 9** మండలంలోని మరియ తండాకు చెందిన బాణావత్ విజయ్ కుమార్ (22) అనే యువకుడు ప్రేమ విఫలమైంది అనే కారణంతో ఇంట్లో ఉన్న గడ్డి మందు సేవించి మృతి చెందినట్లు తెలిసింది రెండు రోజుల క్రితం సదరు యువకుడు ప్రేమ విషయమై తన ఆవేదను వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా (లైవ్ లో ) గడ్డి మందు సేవించినట్లు తెలిసింది అదేరోజు అతడిని జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం నాడు మృతి చెందాడు ఈ సంఘటనపై విజయ్ కుమార్ తండ్రి సీతారాం పోలీసులకు ఫిర్యాదు చేశారు తన కొడుకు ప్రేమ విషయమై తీవ్ర మనస్థాపంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు సీతారాం ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు

## బోధన్‌లో ఘనంగా జరగనున్న పొలాల అమావాస్య వేడుకలు

నర్సి రోడ్లో గల పెద్ద మారుతి మందిరంలో వృషభ కళ్యాణం..



**ప్రజా జ్యోతి ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ సెప్టెంబర్ 9:** శ్రావణమాసం చివరి రోజున వచ్చే ఎడ్ల పొలాల అమావాస్యను పురస్కరించుకొని బోధన్ పట్టణంలోని  నర్సిరోడ్ షర్బతికేనాల్ వద్ద  గల శ్రీ పెద్ద  మారుతి మందిరంలో నేడు  వృషభ కళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.వ్యవసాయదారులు తమ వ్యవసాయంలో కీలక పాత్ర పోషించే వృషభేశ్వరుడు, నందీశ్వరుడిగా భావించే ఎడ్లను పూజించడం అనాదిగా వస్తున్న ఆచారం, ఆనవాయితీ అని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సంప్రదాయంలో భాగంగా ప్రతి సంవత్సరం పొలాల అమావాస్య రోజున  శ్రీ పెద్ద మారుతి మందిరంలో ఎడ్లను తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వృషభ కళ్యాణాన్ని జరుపుకుంటున్నారు. భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వృషభ కళ్యాణాన్ని కనులారా వీక్షించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు. అధికారుల సహకారం కోరుతూ.. వేడుకలు ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, ప్రజలు, పురపాలక సంఘం, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సహాయ సహకారాలుఅందించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం దేవాలయ కార్యనిర్వహణ అధికారి నాయకం రాములు పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. ఆలయ అర్చకులు ప్రవీణ్ మహారాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజాకార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయనున్నారు.భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఎడ్ల పొలాల అమావాస్య వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు

## బోధన్‌లో ఘనంగా జరగనున్న ఎడ్ల పొలాల అమావాస్య వేడుకలు

పెద్ద మారుతి మందిరంలో వృషభ కళ్యాణం..





**ప్రజా జ్యోతి రిపోర్టర్ మోహన్ బోధన్, సెప్టెంబర్ 9:** శ్రావణమాసం చివరి రోజున వచ్చే ఎడ్ల పొలాల అమావాస్యను పురస్కరించుకొని బోధన్ పట్టణంలోని  నర్సిరోడ్ షర్బతికేనాల్ వద్ద  గల శ్రీ పెద్ద  మారుతి మందిరంలో నేడు  వృషభ కళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.వ్యవసాయదారులు తమ వ్యవసాయంలో కీలక పాత్ర పోషించే వృషభేశ్వరుడు, నందీశ్వరుడిగా భావించే ఎడ్లను పూజించడం అనాదిగా వస్తున్న ఆచారం, ఆనవాయితీ అని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సంప్రదాయంలో భాగంగా ప్రతి సంవత్సరం పొలాల అమావాస్య రోజున  శ్రీ పెద్ద మారుతి మందిరంలో ఎడ్లను తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వృషభ కళ్యాణాన్ని జరుపుకుంటున్నారు. భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వృషభ కళ్యాణాన్ని కనులారా వీక్షించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు. అధికారుల సహకారం కోరుతూ.. వేడుకలు ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, ప్రజలు, పురపాలక సంఘం, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సహాయ సహకారాలుఅందించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం దేవాలయ కార్యనిర్వహణ అధికారి నాయకం రాములు పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. ఆలయ అర్చకులు ప్రవీణ్ మహారాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజాకార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయనున్నారు.భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఎడ్ల పొలాల అమావాస్య వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు

# శ్రీ లక్ష్మీనరసింహ జిల్లా మహిళా సమాఖ్య 94వ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చ





**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** మహిళా సంఘాలు, మండల సమాఖ్యల అభివృద్ధి, ఆర్థిక పురోగతి, బ్యాంకు లింకేజీ లక్ష్యాల సాధనతో పాటు మహిళల సామాజిక, ఆర్థిక సాధికారతకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని శ్రీ లక్ష్మీనరసింహ జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీనరసింహ జిల్లా మహిళా సమాఖ్య కామారెడ్డి 94వ సమావేశం బుధవారం కామారెడ్డి మండల సమాఖ్య భవనంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సమావేశానికి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి పుష్పరాణి అధ్యక్షత వహించారు. జిల్లా పరిధిలోని 22 మండల సమాఖ్యల అధ్యక్షురాళ్లు, జిల్లా సమాఖ్య సిబ్బంది, డీపీఎంలు, అదనపు డీఆర్డీఓతో పాటు సెర్ప్ ప్రత్యేక అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా సమావేశంలో మండల సమాఖ్యల పనితీరుపై సమగ్రంగా చర్చించారు. ఆయా మండలాల్లో జరుగుతున్న కార్యక్రమాలు, మహిళా సంఘాల అభివృద్ధి, ఆర్థిక వ్యవహారాలు, బ్యాంకు లింకేజీ, రుణాల తిరిగి చెల్లింపు తదితర అంశాలను సమీక్షించారు. ఇప్పటికే సాధించిన ప్రగతిని విశ్లేషిస్తూ, ఇంకా పూర్తి చేయాల్సిన లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు.

### వయోజన విద్యకు ప్రాధాన్యం

ఉల్లాస్ కార్యక్రమం ద్వారా వయోజన విద్యను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా విద్యను కొనసాగించాలనే ఆసక్తి ఉన్న సభ్యులను గుర్తించి, వారి వివరాలను నమోదు చేయించాలని సూచించారు. అలాగే టాస్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు రాసేందుకు ఆసక్తి ఉన్న మహిళా సభ్యులను గుర్తించి రిజిస్ట్రేషన్ చేయించి పరీక్షలకు సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

విద్య ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మరింత అవకాశాలు కల్పించవచ్చని సమావేశంలో అభిప్రాయపడ్డారు.

స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ లక్ష్యాలపై సమీక్ష

సమావేశంలో స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ ద్వారా సాధించిన ప్రగతిపై ప్రత్యేకంగా చర్చించారు. వివిధ మండలాల్లో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంకా సాధించాల్సిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా మండల సమాఖ్యలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని పేర్కొన్నారు.

అదేవిధంగా రుణాల రికవరీ శాతం తక్కువగా ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి 100 శాతం రికవరీ సాధించేలా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందుకోసం మహిళా సంఘాల సభ్యులతో నిరంతరం సమావేశాలు నిర్వహించి, రుణాల సకాలంలో చెల్లింపు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు.

### సబ్ కమిటీల ద్వారా పర్యవేక్షణ

మండల సమాఖ్యలు, గ్రామ సంఘాల పనితీరును మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సబ్ కమిటీ సభ్యుల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సమావేశంలో చర్చించారు. గ్రామ సంఘాలు, మండల సమాఖ్యల స్థాయిలో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వాటిని వెంటనే గుర్తించి పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

మహిళా సంఘాల సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడం ద్వారా మహిళా సంఘాల కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయవచ్చని అభిప్రాయపడ్డారు.

### ధాన్యం కొనుగోళ్లపై రీ-కన్సిలేషన్

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రీ-కన్సిలేషన్ ప్రక్రియ చేపడుతున్నట్లు సమావేశంలో తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన ప్రక్రియలను పూర్తి చేయాలని నిర్ణయించారు.

### త్వరలో విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించాల్సిన యూనిఫాంలకు సంబంధించి కూడా సమావేశంలో చర్చించారు. పాఠశాల పిల్లల యూనిఫాంల మొదటి విడత కుట్టు పనులు పూర్తి కావస్తున్నాయని, పనులు పూర్తయిన వెంటనే విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో యూనిఫాంల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు కూడా సమావేశంలో వెల్లడించారు.

విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలను సకాలంలో అందించేందుకు సంబంధిత మండల సమాఖ్యలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి శ్రీమతి రాజమణి, కోశాధికారి శ్రీమతి లక్ష్మి, జిల్లా సమాఖ్య మేనేజర్ రవి, డీపీఎం ఐబీ శ్రీనివాస్, డీపీఎం బ్యాంకింగ్ రాజయ్య, స్త్రీనిధి రీజనల్ మేనేజర్ కిరణ్ కుమార్, ఏపీఎం నాన్‌ఫామ్ రాజేందర్, సెర్ప్ ప్రత్యేక అధికారులు శ్రీమతి గిరిజా కళ్యాణి, మురళి, అదనపు డీఆర్డీఓ శ్రీమతి విజయలక్ష్మితో పాటు 22 మండల సమాఖ్యల అధ్యక్షురాళ్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతం, ఆర్థిక స్వావలంబన, విద్యా ప్రోత్సాహం, బ్యాంకు రుణాల సక్రమ వినియోగం, సకాలంలో రికవరీ వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధికి మరింత సమర్థవంతంగా కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

# అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన






**తెల్లవారుజామున 4:30 గంటలకు అదుపులోకి తీసుకున్న దేవునిపల్లి పోలీసులు**

**ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమేనని బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం**

**అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బీఆర్ఎస్ సర్పంచుల ముందస్తు అరెస్టు**

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరుతున్న కామారెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బుధవారం తెల్లవారుజామున సుమారు 4:30 గంటల సమయంలో దేవునిపల్లి పోలీసులు పలువురు బీఆర్ఎస్ పార్టీకి చెందిన మండల సర్పంచులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సర్పంచులు బయలుదేరుతున్నారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. శాంతియుతంగా తమ నిరసనను వ్యక్తం చేసేందుకు వెళ్తున్న ప్రజాప్రతినిధులను అర్ధరాత్రి అనంతరం తెల్లవారుజామునే ముందస్తుగా అరెస్టు చేయడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరికీ తమ సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఉందని, అలాంటి హక్కును పోలీసులు అడ్డుకోవడం సరైన విధానం కాదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఎన్నికైన గ్రామ సర్పంచులను ముందస్తు అరెస్టుల పేరుతో పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమేనని వారు విమర్శించారు.

గ్రామ పంచాయతీల సమస్యలు, అభివృద్ధి నిధుల కొరత, సర్పంచులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేందుకు వెళ్తున్న ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని అన్నారు.

ముందస్తు అరెస్టులకు గురైన సర్పంచులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న శాంతియుత ఆందోళనలకు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం అడ్డంకులు సృష్టించకుండా ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని కోరారు. ఈ ఘటనతో కామారెడ్డి మండలంలో రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

## సర్వాపూర్‌లో మహిళా శక్తి భవన నిర్మాణ పనులు ప్రారంభం



గాంధారి, సెప్టెంబరు 09(ప్రజాజ్యోతి ) గాంధారి మండలం సర్వాపూర్ గ్రామంలో మహిళా శక్తి భవన నిర్మాణ పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు పనులను ప్రారంభించారు. మహిళల సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల కల్పనతోపాటు మహిళా సంఘాల కార్యకలాపాలకు భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని నాయకులు తెలిపారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు భవనం వేదికగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కే.సాయిలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు యూరియా పంపిణీ --సీఈఓ లింగమూర్తి




**కామారెడ్డి ప్రతినిధి రామ్మూర్తి సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం ఎల్లారెడ్డి క్లస్టర్ పరిధిలోని రైతులకు నేరుగా ఉదయం 8 గంటల నుండి ఆన్లైన్లో యూరియాను బుక్ చేసుకోవాలని, తదుపరి యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని ఉప్పల్వాయి, మోషన్ పూర్ సొసైటీలలో యూరియా అందుబాటులో ఉంటుందని, అదేవిధంగా రైతులు తమ వెంట ఆధార్ కార్డు, క్యూఆర్ కోడ్ తీసుకొని రావాల్సి ఉంటుందని తెలిపారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ ధర్నా

-మొదటిపేజీ తరువాయి

అత్యున్నత పదవిలో కొనసాగుతున్న గడ్డం ప్రసాద్ కుమార్‌పై వ్యక్తిగతంగా, ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమని, ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభకు ప్రత్యేక గౌరవం ఉందని, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వ్యక్తుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు తమ హోదాకు తగిన విధంగా మాట్లాడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. వ్యక్తిగత దూషణలు, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు ఏమాత్రం తగదని విమర్శించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్ కుమార్ తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో ఆయనను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా కాంగ్రెస్ నాయకులు అభివర్ణించారు. దళిత నాయకులు ఉన్నత పదవుల్లో కొనసాగడాన్ని జీర్ణించుకోలేక కొందరు ఇలాంటి వ్యాఖ్యలకు పాల్పడుతున్నారంటూ వారు ఆరోపించారు. ఇటువంటి చర్యలు రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. అన్‌పార్లమెంటరీ పదజాలంతో వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాత మధు, నవీన్‌లపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. వారిని వారి పదవుల నుంచి సస్పెండ్ చేసి, చట్టపరంగా, పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు. ప్రజాప్రతినిధులు భవిష్యత్తులో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలకు పాల్పడకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాసనసభ గౌరవాన్ని, రాజ్యాంగ పదవుల ప్రతిష్ఠను కాపాడటం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని నాయకులు స్పష్టం చేశారు. రాజకీయ విభేదాలు ఉండవచ్చని, అయితే వాటిని వ్యక్తిగత దూషణలకు, కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలకు ఉపయోగించుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. రాజకీయాల్లో హుందాతనం, పరస్పర గౌరవం అవసరమని పేర్కొన్నారు. దళితుల ఆత్మగౌరవం, రాజ్యాంగ పరిరక్షణ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ రాజీపడదని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. దళిత నాయకులను, దళిత సామాజిక వర్గాన్ని అవమానించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతుల్లో తీవ్రంగా ప్రతిఘటిస్తుందని హెచ్చరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను, సామాజిక న్యాయాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ధర్నా సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు మద్దతు ప్రకటించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేణి సందీప్, రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్, ఇప్ప శ్రీనివాస్, కన్నయ్య, తోగరి సుదర్శన్, తుడుం జీవన్తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పైదింటి కల సహకారం అయిన వేళ

**-- నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం**

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు నూతనంగా నిర్మిస్తున్న 13వ వార్డులో లబ్ధిదారునికి ఆర్థిక భారం పడకుండా ప్రైవేట్ సంస్థ ద్వారా ప్రభుత్వం కేటాయించిన ఐదు లక్షల రూపాయలకి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం నూతనంగా కొత్త హంగులతో నిర్మించడం జరుగుతుందని వార్డ్ మెంబర్ ఇసాయిపేట హరీష్ తెలిపారు. అదేవిధంగా ఈ యొక్క ఇంటి నిర్మాణం టోటల్ కాంట్రాక్టర్ బాధ్యతతో లబ్ధిదారునికి ఇల్లుని నిర్మించడం జరుగుతుంది. లబ్ధిదారులు ఎలాంటి పెట్టుబడి లేకుండా కేవలం ప్రభుత్వ నిధులతో ఇల్లు నిర్మించడం జరుగుతుందని పైలెట్ ప్రాజెక్టుగా 13 వార్డులో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, గ్రామ సర్పంచ్ ప్రవీణ్, ఉపసర్పంచ్ నవీన్, సెక్రెటరీ నరేష్, వార్డ్ మెంబర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.





# అంగన్వాడీ టీచర్ల గొంతు నొక్కేందుకే ముందస్తు అరెస్టులా..?

**అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బిఆర్ఎస్ సర్పంచ్ అరిగే ధర్మతేజ, అంగన్వాడీ టీచర్ల అరెస్ట్**




**బీర్కూర్, ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 9:** అంగన్వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బీర్కూర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ సర్పంచ్ అరిగే ధర్మతేజతో పాటు పలువురు అంగన్వాడీ టీచర్లను పోలీసులు రాత్రికి రాత్రే ముందస్తుగా అరెస్ట్ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అంగన్వాడీ టీచర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రూ.18 వేల గౌరవ వేతనం, పీఆర్సీ ప్రకటించాలని, ప్రీ ప్రైమరీ ని అంగన్వాడీ కేంద్రాల్లోనే విలీనం చేయాలనే డిమాండ్లతో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న తమను అడ్డుకోవడం ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని అంగన్వాడీ టీచర్లు ఆరోపించారు. న్యాయం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తుంటే రాత్రివేళ ఇళ్ల వద్దకు పోలీసులు వచ్చి ముందస్తు అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. మహిళా అంగన్వాడీ టీచర్లను సైతం రాత్రివేళ అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు. “అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.. అంగన్వాడీలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం” అని వారు స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీలతో కలిసి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని, తమ డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరిగే ధర్మ తేజ అంగన్వాడీ టీచర్లు నాగమణి, సవిత, సరిత తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద ఎక్లారలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో



**డోంగ్లీ సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం పెద్ద ఎక్లారలో గ్రామం లో ఎస్ఐఆర్ ప్రక్రియలో నోటీసులు అందుకున్నా ఓటర్ల ధ్రువీకరణ పత్రాల పరిశీలిన శిబిరాన్ని బుధవారం బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి పరిశీలించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు బీఎల్వోలకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎండీ ముజీబ్, సర్పంచ్ మహేశ్, ఉప సర్పంచ్ సంగమేశ్వర్, ఓటర్లు పాల్గొన్నారు.

# డోంగ్లి మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం



**డోంగ్లి సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి)** డోంగ్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 40 రోజుల ప్రణాళికలో జరిగిన అభివృద్ధి, సమస్యల పరిష్కారం గురించి చర్చించారు. వివిధ శాఖల అధికారులు నివేదికలను చదవి వినిపించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టికి సాధించాలని స్పెషల్ ఆఫీసర్ రమ్య సూచించారు. ఎంపీడీవో జగదీష్ అనిల్ కుమార్, తహశీల్దార్ రంజిత్ కుమార్, ఏవో శివకుమార్, సర్పంచ్లు పాల్గొన్నారు.

# మేనూర్ శివారులో కాలువ వద్ద రహదారి పరిశీలించిన ఆర్డీవో

**డోంగ్లీ సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మేనూర్ శివారులో కాలువ వద్ద పొలాలకు వెళ్లే రహదారిని ఆర్డీవో రవీందర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. కొందరు రైతులు గ్రామ శివారులోకి వెళ్లే దారిపై కంచె వేశారని రైతులు ఫిర్యాదు చేయడంతో పరిశీలించారు. నీటి పారుదల శాఖ అధికారులతో చరవాణి ద్వారా ఆర్డీవో మాట్లాడారు. కాలువ భాగం ఎంత ఉందో కొలత వేయాలని ఆదేశించారు. కొలతల తర్వాత దారిపై స్పష్టత వస్తుందన్నారు. తహశీల్దార్ ముజీబ్ పాల్గొన్నారు.



# బాలికల ఆరోగ్యంపై అవగాహన.. హెచ్ పి వి వ్యాక్సిన్‌పై సదస్సు

**గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణపై చైతన్యం**

**14 ఏళ్ల బాలికలు ఉచిత హెచ్ పి వి వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి**




**బీర్కూర్, ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 9:** బాలికల ఆరోగ్యం, భవిష్యత్ ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించేందుకు బీర్కూర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. బీర్కూర్ లయన్స్ క్లబ్, సినీనటుడు అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బీర్కూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో 14 సంవత్సరాల వయస్సు ఉన్న బాలికల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలికలకు హెచ్ పి వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ ప్రాముఖ్యత, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఎలా వస్తుంది, దాని నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలికల ఆరోగ్యంపై చిన్న వయస్సు నుంచే అవగాహన పెంచడం ద్వారా భవిష్యత్తులో మహిళలను గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.

**మూడు కీలక అంశాలతో క్యాన్సర్ నివారణ**

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) నిర్దేశించిన నిర్మూలన వ్యూహంలో మూడు ముఖ్యమైన స్తంభాలు ఉన్నాయని సదస్సులో వివరించారు. ఇందులో 90 శాతం బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్, 70 శాతం మహిళలకు సమయానుకూలంగా స్క్రీనింగ్, క్యాన్సర్ గుర్తించిన వారిలో 90 శాతం మందికి తగిన చికిత్స అందించడం ప్రధాన లక్ష్యాలని తెలిపారు. హెచ్ పి వి వైరస్ వల్ల గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందని, వ్యాక్సిన్ ద్వారా ఈ వ్యాధి ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని అవగాహన కల్పించారు. వ్యాక్సిన్‌తో పాటు మహిళలు, బాలికలు ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ అవసరమైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

**14 ఏళ్ల బాలికలకు ఉచిత హెచ్ పి వి వ్యాక్సిన్**

భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉచిత హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని 2026 ఫిబ్రవరి 28న ప్రారంభించినట్లు కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమం కింద 14 సంవత్సరాలు పూర్తి అయి, 15 సంవత్సరాలు ఇంకా పూర్తి కాని బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ పొందేందుకు అర్హులని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమంపై తల్లిదండ్రులు, బాలికలు అవగాహన పెంచుకోవాలని, అర్హత ఉన్న ప్రతి బాలిక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. బాలికల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయకుండా, టీకాలు, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరీక్షలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు సూచించారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు నివారణ చర్యలే అత్యంత ప్రభావవంతమైన మార్గమని పేర్కొన్నారు.

**అవగాహన కార్యక్రమానికి విశేష స్పందన**

బీర్కూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ శివరామ్, ఉపాధ్యాయులు క్యాకయ్యతో పాటు పలువురు ఉపాధ్యాయులు హాజరయ్యారు. బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేసేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సీతలే రమేష్, సీనియర్ లయన్ సభ్యులు మేకల విఠల్, కిషోర్ ప్రభుదాస్, మేరు భరత్, అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు. బాలికల ఆరోగ్య పరిరక్షణ, మహిళల భవిష్యత్ ఆరోగ్య భద్రత కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# హైదరాబాద్ ధర్నాకు వెళ్లకుండా అంగన్వాడీ సిబ్బందిని ముందస్తు అరెస్ట్

--- తెల్లవారుజామున ఇళ్ల వద్దకు చేరుకున్న పోలీసులు
--- పోలీసుల తీరుపై అంగన్వాడి వర్కర్ల ఆగ్రహం
--- హైదరాబాద్ ధర్నాకు వెళ్లకుండా ప్రయత్నం
--- ముందస్తు అరెస్ట్

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం పరిధిలోని పలు మండల కేంద్రాలలో సహా గ్రామాలకు చెందిన అంగన్వాడి కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్న ఘటన బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. హైదరాబాద్‌లో అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులు ఈ చర్యలకు పాల్పడ్డారని అంగన్వాడి కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.




వివరాల్లోకి వెళితే, అంగన్వాడి సిబ్బంది తమ సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న పలు డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో పోలీసులు ముందస్తుగా అడ్డుకొని అరెస్టు చేశారు.

తెల్లవారుజామునే ఇళ్ల వద్దకు పోలీసులు చేరుకుని అంగన్వాడి కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లడంపై సంబంధిత కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు, ప్రజాస్వామ్యబద్ధంగా, నిర్వహించే ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న తమను అడ్డుకోవడం సరికాదని వారు పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోరి గ్రామీణ ప్రాంతాల్లో కీలక సేవలు అందిస్తున్నారని, వారి సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం వాటిని పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమం నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే పోలీసులు అంగన్వాడి కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారి డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ ధర్నా నేపథ్యంలో రామారెడ్డి పోలీసులు చేపట్టిన ముందస్తు చర్యలు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# భగవద్గీత గ్రంథం బహుకరణ

**ఆధ్యాత్మిక విలువలు, ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడమే లక్ష్యం**



**బీర్కూర్, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** చందూర్ గ్రామానికి చెందిన వెంకటేష్‌కు బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భగవద్గీత గ్రంథాన్ని బహుకరించారు. ఆధ్యాత్మికత, ధార్మిక విలువలు, సన్మార్గ జీవన విధానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో భగవద్గీత గ్రంథాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సితలే రమేష్ మాట్లాడుతూ భగవద్గీత ప్రతి ఒక్కరికీ జీవితంలో ధైర్యం, ఆత్మవిశ్వాసం, కర్తవ్యనిష్ఠను నేర్పించే గొప్ప గ్రంథమని పేర్కొన్నారు. భగవద్గీతలోని సందేశాలను ఆచరణలో పెట్టడం ద్వారా జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే ఆత్మస్థైర్యం కలుగుతుందని అన్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక, నైతిక విలువలను పెంపొందించే కార్యక్రమాలకు కూడా లయన్స్ క్లబ్ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. యువత, విద్యార్థులు భగవద్గీత వంటి ఆధ్యాత్మిక గ్రంథాలను చదివి మంచి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. భగవద్గీత గ్రంథాన్ని అందుకున్న వెంకటేష్ లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు భగవద్గీత గ్రంథాన్ని అందజేసిన లయన్స్ జోన్ చైర్మన్ సితలే రమేష్‌తో పాటు భరత్, ప్రవీణ్, సతీష్ పటేల్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూల వాతావరణాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

# పైదింటి కల సహకారం అయిన వేళ

**-- నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం**



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు నూతనంగా నిర్మిస్తున్న 13వ వార్డులో లబ్ధిదారునికి ఆర్థిక భారం పడకుండా ప్రైవేట్ సంస్థ ద్వారా ప్రభుత్వం కేటాయించిన ఐదు లక్షల రూపాయలకి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం నూతనంగా కొత్త హంగులతో నిర్మించడం జరుగుతుందని వార్డ్ మెంబర్ ఇసాయిపేట హరీష్ తెలిపారు. అదేవిధంగా ఈ యొక్క ఇంటి నిర్మాణం టోటల్ కాంట్రాక్టర్ బాధ్యతతో లబ్ధిదారునికి ఇల్లుని నిర్మించడం జరుగుతుంది. లబ్ధిదారులు ఎలాంటి పెట్టుబడి లేకుండా కేవలం ప్రభుత్వ నిధులతో ఇల్లు నిర్మించడం జరుగుతుందని పైలెట్ ప్రాజెక్టుగా 13 వార్డులో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, గ్రామ సర్పంచ్ ప్రవీణ్, ఉపసర్పంచ్ నవీన్, సెక్రెటరీ నరేష్, వార్డ్ మెంబర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి డీఈగా సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ

**ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం**





**గాంధారి, సెప్టెంబరు 09 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి డీఈగా సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కరీంనగర్‌లో ఏఈగా విధులు నిర్వహించిన ఆయనకు పదోన్నతిపై ఎల్లారెడ్డి డీఈగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్టీ అసోసియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో సత్యనారాయణకు ఘన స్వాగతం పలికారు. యూనియన్ నాయకులు ఎల్ఐ నర్య, ఎల్ఎం మోతిలాల్, అమర్య, లింబ్య, ఏఎల్ఎం సంతోష్‌నాయక్ తదితరులు ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆపరేషన్ డీ విజయసారథికి యూనియన్ తరఫున శాలువా కప్పి వీడ్కోలు పలికారు. నూతన బాధ్యతల్లో సత్యనారాయణ విజయవంతంగా విధులు నిర్వహించాలని యూనియన్ నాయకులు ఆకాంక్షించారు.

## బిజినెస్

### భారీగా నష్టపోయిన స్టాక్‌మార్కెట్..
### సెన్సెక్స్ 813 పాయింట్లు పతనం



భారత స్టాక్ మార్కెట్ బుధవారం భారీగా నష్టపోయింది. బీఎస్‌ఈ సెన్సెక్స్ 813 పాయింట్లు నష్టపోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 203 పాయింట్లు నష్టపోయింది. బుధవారం ఉదయం ట్రేడింగ్ నష్టాల్లోనే మొదలైంది. బీఎస్ఈ సెన్సెక్స్ 75,216.22 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. చివరకు 813.35 పాయింట్లు పతనమైన సెన్సెక్స్ 74,764.23 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 203.60 పాయింట్లు నష్టపోయి 23,431.50 పాయింట్ల వద్ద ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్ 30 షేర్ ఇండెక్స్‌లో టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, ఏసియన్ పెయింట్స్, ఎన్టీపీసీ, ట్రెంట్ షేర్లు లాభపడ్డాయి. మరోవైపు మారుతి, ఎటర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. బ్రాడర్ మార్కెట్లో నిఫ్టీ 100 షేర్ 0.72 శాతం, నిఫ్టీ ఐటీ ఇంఎక్స్ 3.24 శాతం, నిఫ్టీ మెటల్ ఇండెక్స్ 1.79 శాతం పడిపోయాయి. ఐటీ షేర్లు భారీగా పతనమయ్యాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీ షేర్లు అత్యధికంగా 4.55 శాతం పతనమయ్యాయి. ఇన్ఫోసిస్ షేర్లు 4.43 శాతం, టెక్ మహీంద్రా షేర్లు 3.87 శాతం, టీసీఎస్ షేర్లు 2.26 శాతం పనతమయ్యాయి. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 99.60 డాలర్లకు చేరింది. అమెరికా–ఇరాన్ యుద్ధం మళ్లీ తీవ్రతరం కావడం, సౌదీపై హౌతీ ఉగ్రవాదులు దాడి చేయడం వంటి కారణాల వల్ల క్రూడాయిల్ ధరలు పెరుగుతున్నాయి. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా కోస్పి, జపాన్ నిక్కీ 225 ఇండెక్స్, షాంఘై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్ లాభాల్లో ముగియగా.. హాంకాంగ్ సెంగ్ ఇండెక్స్ నష్టాల్లో ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 95.11 వద్ద ట్రేడవుతోంది. బంగారం ఔన్స్ ధర అంతర్జాతీయ మార్కెట్లో 4,391.07 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

### ఫిలిప్స్ నుంచి 5జీ స్మార్ట్‌ఫోన్ విడుదల..
### ధర బడ్జెట్‌లోనే.. ఫీచర్లు ఇవే




ఎలక్ట్రానిక్ రంగంలో ఫిలిప్స్ సంస్థకు ఉన్న ప్రత్యేక స్థానం ఉంది. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఫిలిప్స్ నుంచి తాజాగా మొదటి స్మార్ట్‌ఫోన్ విడుదలైంది. ఇది 5జీ ఫోన్. ఫిలిప్స్ ఎస్7221 పేరుతో 5జీ ఫోన్‌ను ఇటీవలే మార్కెట్లోకి విడుదల చేసింది. బడ్జెట్ ధరలోనే ఈ ఫోన్‌ను తీసుకొచ్చింది. అమెజాన్ స్టోర్‌లో ఈ ఫోన్ అందుబాటులో ఉంది. బ్లాక్, బ్లూ, సిల్వర్ కలర్స్‌లో లభ్యం. ఈ ఫోన్‌లోని కీలక ఫీచర్లివి. 6.67 అంగుళాల హెచ్‌డీం ఎల్‌సీడీ డిస్‌ప్లే, 120 హెర్జ్ రిఫ్రెష్‌రేట్, యునిసాక్ టీ765 ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 16 ఓఎస్, సైడ్ మౌంట్ ఫింగర్‌ప్రింట్ సెన్సర్, 210 గ్రాముల బరువు, 5,700 ఎంఏహెచ్ బ్యాటరీ, 25 వాట్స్ ఫాస్ట్ ఛార్జర్, డ్యుయల్ 5జీ ఫోన్, ఐపీ 64 రేటింగ్, 64 ఎంపీ మెయిన్ కెమెరా, 16 ఎంపీ సెల్ఫీ కెమెరా, 6జీబీం128జీబీ, 8జీబీం128జీబీ వంటి ఫీచర్లున్నాయి. ఫోన్‌తోపాటు ఛార్జర్, స్క్రీన్ ప్రొటెక్టర్, ప్రొటెక్ట్ కేస్ వంటివి కూడా అందిస్తోంది కంపెనీ. ధరలు వేరియెంట్‌ను బట్టి రూ.20,499, రూ.22,499.

# రూ.269 కోట్ల ఆఫీస్ లీజు..
# ఐటీ కంపెనీ భారీ డీల్



గ్లోబల్ టెక్నాలజీ, కన్సల్టింగ్ సంస్థ యాక్సెంచర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్.. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌లో భారీ ఆఫీస్ లీజింగ్ డీల్ కుదుర్చుకుంది. థానేలోని హీరానందాని ఎస్టేట్‌లో ఉన్న 'సెంటారస్' కమర్షియల్ టవర్‌లో సుమారు 2.72 లక్షల చదరపు అడుగుల గ్రేడ్–ఏ కార్యాలయ స్థలాన్ని 10 ఏళ్లకు లీజుకు తీసుకుంది. ఈ ఒప్పందం మొత్తం విలువ దాదాపు రూ.269 కోట్లుగా ఉంది. నెలవారీ అద్దె సుమారు రూ.1.9 కోట్లుగా ఉన్నట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఈ కార్యాలయ స్థలం 'హౌస్ ఆఫ్ హీరానందాని' అభివృద్ధి చేసిన హీరానందాని ఎస్టేట్ టౌన్‌షిప్‌లోని సెంటారస్ టవర్‌లో ఉంది. ఈ భవనంలోని మూడు పక్కపక్కనే ఉన్న అంతస్తుల్లో యాక్సెంచర్ కార్యకలాపాలు నిర్వహించనుంది. ఈ లీజింగ్ ఒప్పందాన్ని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ జేఎల్ఎల్ ఇండియా కుదిర్చింది. ఈ ఏడాది థానేలో నమోదైన అతిపెద్ద కార్యాలయ లావాదేవీల్లో ఇది ఒకటిగా నిలిచింది. 21 అంతస్తుల సెంటారస్ భవనంలో మొత్తం నిర్మిత విస్తీర్ణం సుమారు 19 లక్షల చదరపు అడుగులు. హీరానందాని ఎస్టేట్‌లోని 375 ఎకరాల టౌన్‌షిప్‌లో ఈ వాణిజ్య ప్రాజెక్టు ఉంది. ఇప్పటికే ఇక్కడ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (ంజూ), బీఎన్‌పీ పరిబాస్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, బేయర్ క్రాప్‌సైన్స్, వీవర్క్ వంటి ప్రముఖ సంస్థలు కార్యాలయాలను నిర్వహిస్తున్నాయి. పెద్ద కంపెనీలు ముంబై ప్రధాన ప్రాంతాలతో పాటు థానే, నవి ముంబై వంటి అభివృద్ధి చెందుతున్న వాణిజ్య ప్రాంతాల్లో భారీ కార్యాలయ స్థలాలను ఎంచుకుంటుండటానికి ఈ ఒప్పందం మరో ఉదాహరణ. ముఖ్యంగా ప్రతిభావంతులైన ఉద్యోగుల లభ్యత, మౌలిక సదుపాయాలు, ఖర్చుల పరంగా అనుకూలత వంటి అంశాలు ఈ ప్రాంతాలపై సంస్థల ఆసక్తిని పెంచుతున్నాయి. తాజా మార్కెట్ గణాంకాలు కూడా ముంబై ఆఫీస్ మార్కెట్‌లో డిమాండ్ కొనసాగుతున్నట్లు సూచిస్తున్నాయి. జేఎల్ఎల్ డేటా ప్రకారం 2026 జనవరి––జూన్ మధ్య ముంబైలో మొత్తం ఆఫీస్ లీజింగ్ 5.88 మిలియన్ చదరపు అడుగులకు చేరింది. ఇది 2025 ఇదే కాలంలోని 4.99 మిలియన్ చదరపు అడుగులతో పోలిస్తే 18 శాతం అధికం.

# ఏఐతో మానవాళికి ముప్పు
## వచ్చే పదేళ్లలో తీవ్ర పరిణామాలు- ఇవాన్ హుబింగర్




ఇంటర్నెట్ డెస్క్: కృత్రిమ మేధ శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న తీరు ఆందోళన కలిగిస్తోంది. రానున్న పదేళ్లలో 10 శాతానికి పైగా మనుషులు ఏఐ కారణంగా ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని ప్రముఖ ఏఐ సంస్థ ఆంత్రోపిక్‌కు చెందిన పరిశోధకుడు ఇవాన్ హుబింగర్ హెచ్చరించారు. ప్రస్తుతం ఈ ముప్పు తక్కువగానే ఉందని.. ఒకవేళ ఏఐ తనను తాను మెరుగుపరుచుకునే స్థాయికి చేరితే మాత్రం పరిస్థితి మరింత తీవ్రంగా ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. సాధ్యమైనంత వరకు ఆంత్రోపిక్ దీనిని ఎదుర్కొనేందుకు కృషి చేస్తుందని చెప్పారు. సూపర్ ఇంటెలిజెన్స్‌తో వచ్చే ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు స్పష్టమైన ప్రణాళికలు లేవని హుబింగర్ తెలిపారు. ఏఐ అభివృద్ధికి తగ్గట్లుగా.. అదే స్థాయిలో భద్రతాపరమైన చర్యలు కొనసాగడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు.. ఓపెన్ ఏఐ ప్రధాన శాస్త్రవేత్త జాకబ్ పచోచ్కి ఏఐ పురోగతిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ మానవుల నియంత్రణలోనే ఉండాలన్నారు. అందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఏఐ వ్యవస్థలు వాటంతటా అవే పనులు చేసే సామర్థ్యం పెరగడమే ఈ ఆందోళనలకు కారణమని నిపుణులు చెబుతున్నారు. తగిన నియంత్రణ లేకపోతే భవిష్యత్తులో ఏఐని అదుపు చేయడం కష్టమేనని హెచ్చరిస్తున్నారు. ఇటీవల అమెరికాలో 1,300 మంది ఏఐ రంగ నిపుణులు.. ఏఐ వ్యవస్థలు సమాజానికి ముప్పుగా మారకుండా అంతర్జాతీయ స్థాయిలో భద్రతా నిబంధనలు తీసుకురావాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. ఈ ప్రయత్నానికి యూఎస్ ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని కోరారు. ఆ లేఖపై ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అగ్రశ్రేణి ఏఐ ల్యాబ్స్, ఐటీ కంపెనీలకు చెందిన పరిశోధకులు, ఇంజినీర్లు, ఉద్యోగులు సంతకం చేశారు.

# కాషాయం వద్దు.. నీలమే ముద్దు..
## జెర్సీలపై యూటర్న్ తీసుకున్న భారత హాకీ జట్లు




**న్యూఢిల్లీ:** భారత హాకీ జట్ల జెర్సీ రంగుపై హాకీ ఇండియా (హెచ్ఐ)యూ టర్న్ తీసుకుంది. వివాదం రేపిన కాషాయ రంగుకు స్వస్తి పలికి తిరిగి సంప్రదాయ నీలి రంగు జెర్సీలనే వాడాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. రాబోయే ఆసియా గేమ్స్‌లో భారత జట్లకు తొలి ప్రాధాన్యతగా బ్లూ కలర్ జెర్సీలనే ఎంచుకుంది. గత నెలలో జరిగిన హాకీ వరల్డ్‌కప్‌లో భారత పురుషుల, మహిళలు జట్లు ఆరెంజ్ జెర్సీలతో బరిలోకి దిగడంపై తీవ్ర విమర్శలు, వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. ఎన్నో ఏండ్ల నుంచి ఉపయోగిస్తున్న నీలంను కాదని కాషాయ రంగును ఎంచుకోవడాన్ని మాజీ కెప్టెన్ వీరెన్ రాస్కిన్హా తదితరులు ప్రశ్నించారు. భారత నీలి రంగు కిట్స్.. బ్లూ సింథటిక్ ఫీల్డ్ కలర్‌లో కలిసిపోతున్నాయనే కాషాయానికి మొగ్గు చూపినట్టు తర్వాత హాకీ ఇండియా వివరణ ఇచ్చినా.. విమర్శలు ఆగలేదు. ఈ నేపథ్యంలో ఈ నెల 19 నుంచి జపాన్ ఆతిథ్యం ఇచ్చే ఆసియా గేమ్స్‌లో హాకీ టీమ్స్ ఫస్ట్ చాయిస్‌గా బ్లూ కలర్ కిట్స్‌నే ఎంపిక చేసినట్టు భారత ఒలింపిక్ సంఘానికి హెచ్ఐ తెలిపింది. రెండో ప్రాధాన్యతగా కాషాయ రంగును ఎంచుకున్నట్టు హెచ్ఐ కోశాధికారి శేఖర్ మనోహరన్ తెలిపారు.

### 584 పరుగుల ఆధిక్యం..
### టైటిల్‌కు అడుగు దూరంలో ఈస్ట్‌జోన్!



దులీప్ ట్రోఫీని అందుకునేందుకు ఈస్ట్‌జోన్ జట్టు అడుగుదూరంలో నిలిచింది. సౌత్‌జోన్‌తో జరుగుతున్న ఫైనల్లో నాలుగోరోజు ఆట ముగిసే సమయానికి ఈస్ట్‌జోన్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 51 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 212 పరుగులు చేసింది. కుమార్ కుషాగ్ర (34), ఖురేషీ (26) క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం ఈస్ట్‌జోన్ 584 పరుగుల భారీ ఆధిక్యంలో కొనసాగుతోంది. గురువారం ఆటకు చివరి రోజు కావడంతో ఈస్ట్‌జోన్ గెలుపు లాంఛనమే. ఐదోరోజు ఉదయం సెషన్‌లో వేగంగా బ్యాటింగ్ చేసి సౌత్‌జోన్ ముంగిట 650 పరుగుల లక్ష్యాన్ని టార్గెట్‌గా ఉంచే అవకాశముంది. ఇంత టార్గెట్ ఛేదించడం అసాధ్యం కాబట్టి మ్యాచ్ డ్రా అవనుంది. దీంతో నిబంధనల ప్రకారం తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించిన ఈస్ట్‌జోన్ విజేతగా నిలవనుంది. దీంతో 13 ఏళ్ల తర్వాత దులీప్ ట్రోఫీలో ఫైనల్ చేరిన ఈస్ట్‌జోన్ చాంపియన్‌గా నిలిచేందుకు అడుగుదూరంలో ఉంది. తొలి ఇన్నింగ్స్ మాదిరే రెండో ఇన్నింగ్స్‌ను వేగంగా ఆరంభించిన ఈస్ట్‌జోన్‌కు ఓపెనర్లు వైభవ్ (8), అభిమన్యు ఈశ్వరన్ (3) శుభారంభం అందించలేకపోయారు. అయితే మిడిలార్డర్‌లో శిఖర్ మోహన్ (52), కెప్టెన్ ఇషాన్ కిషన్ (80), కుమార్ కుషాగ్ర (34) రాణించడంతో ఈస్ట్‌జోన్ 200 పరుగుల మార్క్‌ను దాటింది. సౌత్‌జోన్ బౌలర్లలో సిరాజ్, త్రిపురానా విజయ్, నిదీష్, షేక్ రషీద్‌లు తలా ఒక వికెట్ తీశారు. అంతకముందు సౌత్‌జోన్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 336 పరుగులకు ఆలౌటైంది. తిలక్ వర్మ (99) సెంచరీ చేజార్చుకోగా, పడిక్కల్ (62), సీవీ మిలింద్ (43) పర్వాలేదనిపించారు. ముఖేశ్‌కుమార్ 3 వికెట్లు తీయగా, షమీ, ఖురేషీ, శికర్ మోహన్‌లు తలా 2 వికెట్లు పడగొట్టారు.

## స్పోర్ట్స్

### వన్డే అరంగేట్రంలోనే ప్రపంచ రికార్డు సమం




సౌతాఫ్రికా ఓపెనర్ జోర్డాన్ హెర్మాన్ తన వన్డే అరంగేట్రంలోనే భారీ ప్రపంచ రికార్డును సమం చేశాడు. బుధవారం నమీబియాతో తొలి వన్డే మ్యాచ్‌లో 24 ఏళ్ల హెర్మాన్ అరంగేట్రం చేశాడు. ఆడుతున్నది తొలి మ్యాచే అయినా ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా చెలరేగిపోయాడు ఈ బ్యాటర్. జోర్డాన్ హెర్మాన్ (150; 126 బంతుల్లో 17 ఫోర్లు, 3 సిక్స్‌లు) బాదేశాడు. దీంతో వన్డే అరంగేట్రంలో అత్యధిక స్కోరు చేసిన తన దేశానికే చెందిన మాథ్యూ బ్రిట్జ్కే రికార్డును సమం చేశాడు. బ్రిట్జ్కే గతేడాది ముక్కోణపు సిరీస్‌లో లాహోర్‌లో న్యూజిలాండ్‌పై తన వన్డే అరంగేట్రం చేశాడు. ఆ మ్యాచ్‌లో బ్రిట్జ్కే (150; 148 బంతుల్లో) పరుగులు చేసి వన్డే అరంగేట్రంలో అత్యధిక స్కోరు చేసిన ప్లేయర్‌గా వరల్డ్ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు దాన్ని హెర్మాన్ సమం చేశాడు. నమీబియాతో మ్యాచ్‌లో ఓపెనర్‌గా వచ్చిన జోర్డాన్ హెర్మాన్.. టోని డిజోర్జి (72)తో కలిసి రెండో వికెట్‌కు 190 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. 61 బంతుల్లో హాఫ్ సెంచరీ.. 93 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. 125 బంతుల్లో 150 పరుగులు పూర్తి చేసుకుని తర్వాత బంతికే ఔటయ్యాడు. మరొక పరుగు చేసి ఉంటే బ్రిట్జ్కే రికార్డును బద్దలు కొట్టేవాడు. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 348 పరుగులు చేసింది.



# బాలయ్య-కొరటాల మూవీలో ఇద్దరు ఐశ్వర్యలు.. మేకోవర్ చూస్తే షాకే!



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, స్టార్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న క్రేజీ ప్రాజెక్ట్‌పై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దేవర' తర్వాత కొరటాల శివ రూపొందించనున్న ఈ చిత్రం బాలయ్య కెరీర్‌లో మరో ప్రత్యేకమైన సినిమాగా నిలుస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పలు ఆసక్తికరమైన వార్తలు ఫిల్మ్‌నగర్‌లో చక్కర్లు కొడుతున్నాయి. ముఖ్యంగా బాలకృష్ణ ఈ సినిమాలో ఇప్పటివరకు చూడని సరికొత్త మేకోవర్‌తో కనిపించనున్నారనే టాక్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. బాలకృష్ణను మాస్ యాక్షన్ హీరోగా అద్భుతంగా ప్రెజెంట్ చేయడంలో దర్శకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంటారు. అయితే కొరటాల శివ మాత్రం ఈసారి బాలయ్యను కేవలం మాస్ యాంగిల్‌కే పరిమితం చేయకుండా.. ఆయన పాత్రలో కొత్త షేడ్స్‌ను చూపించనున్నారని టాక్ వినిపిస్తోంది. సామాజిక అంశాలు, కుటుంబ భావోద్వేగాలను కమర్షియల్ ఎలిమెంట్స్‌తో మేళవించడం కొరటాల శివ శైలి. ఈ సినిమాలోనూ అదే తరహాలో యూనివర్సల్ ఎమోషన్‌తో కూడిన కథను సిద్ధం చేసినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ భారీ చిత్రానికి సంబంధించిన తొలి షూటింగ్ షెడ్యూల్ అక్టోబర్ మొదటి వారం నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. అయితే మొదటి షెడ్యూల్‌లో బాలకృష్ణ పాల్గొనరనే టాక్ వినిపిస్తోంది.బాలయ్య లేకుండా కీలకమైన సన్నివేశాలతో పాటు భారీ యాక్షన్ ఎపిసోడ్లను చిత్రీకరించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇందుకోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది.దాదాపు 15 రోజుల పాటు హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు ఫిల్మ్‌నగర్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే విషయంపై కొంతకాలంగా ఆసక్తి కొనసాగుతోంది. తాజాగా మలయాళ నటి ఐశ్వర్య లక్ష్మి పేరును దాదాపు ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది.వైద్యురాలిగా పనిచేసిన ఐశ్వర్య లక్ష్మి.. నటనపై ఆసక్తితో సినిమాల్లోకి వచ్చి మలయాళం, తమిళంతో పాటు తెలుగులోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.ప్రస్తుతం సాయిదుర్గా తేజ్ నటిస్తున్న 'సంబరాల ఏటిగట్టు'లోనూ ఆమె కీలక పాత్రలో కనిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ సరసన నటించే అవకాశం దక్కితే ఆమె కెరీర్‌కు ఇది మరో కీలక మలుపుగా మారే అవకాశం ఉందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ఈ సినిమాలో మరో కీలకమైన పాత్ర కోసం నటి ఐశ్వర్య రాజేష్ పేరు కూడా వినిపిస్తోంది. ఆమెను రెగ్యులర్ హీరోయిన్ పాత్రలో కాకుండా లేడీ విలన్‌గా సరికొత్త నెగెటివ్ షేడ్‌లో చూపించనున్నారనే ప్రచారం జరుగుతోంది. అయితే హీరోయిన్, లేడీ విలన్ పాత్రలకు సంబంధించిన ఈ వివరాలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## రామాయణకు గాడ్జిల్లా మైనస్ జీరో దెబ్బ

### ఐమ్యాక్స్ స్క్రీన్ల కోసం గ్లోబల్ వార్







ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారీ చిత్రాల్లో 'రామాయణ: పార్ట్ 1' ఒకటి. భారతీయ పురాణ ఇతిహాసం రామాయణాన్ని అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, యష్ రావణుడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా విజువల్ గ్రాండియర్‌గా తెరకెక్కుతోంది. నవంబర్ 6, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది.అదే తేదీన జపాన్‌కు చెందిన మరో భారీ చిత్రం 'గాడ్జిల్లా మైనస్ జీరో' కూడా అంతర్జాతీయ మార్కెట్లలోకి రాబోతోంది. 'గాడ్జిల్లా మైనస్ వన్'కు కొనసాగింపుగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి తకాషి యమజాకి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. దీంతో రామాయణ--గాడ్జిల్లా మధ్య పోటీ ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా రెండు పెద్ద సినిమాలు ఒకే రోజు విడుదలైతే థియేటర్లు, ఆడియెన్స్, బాక్సాఫీస్ వసూళ్ల కోసం పోటీ ఉంటుంది. కానీ ఈసారి పరిస్థితి మరింత ఆసక్తికరంగా మారింది. కారణం.. రెండు సినిమాలూ ప్రీమియం ఐమ్యాక్స్ అనుభూతిని దృష్టిలో పెట్టుకుని రూపొందిన భారీ విజువల్ చిత్రాలు కావడమే. ముఖ్యంగా 'గాడ్జిల్లా మైనస్ జీరో'ను జపాన్‌లో ఐమాక్స్ కోసం ప్రత్యేకంగా చిత్రీకరించిన తొలి జపనీస్ ప్రొడక్షన్‌గా అధికారికంగా ప్రచారం చేస్తున్నారు. ఐమాక్స్ స్క్రీన్లపై విజువల్స్, సౌండ్‌ను మరింత విస్తృతంగా ఆస్వాదించేలా సినిమాను రూపొందించినట్లు చిత్రబృందం చెబుతోంది.ఇక 'రామాయణ' కూడా ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో.. ముఖ్యంగా నార్త్ అమెరికా వంటి ఓవర్సీస్ మార్కెట్లలో ఐమాక్స్ స్క్రీన్ల కేటాయింపు కీలకంగా మారే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. 'గాడ్జిల్లా మైనస్ జీరో' తాజా ట్రైలర్ విడుదలైన తర్వాత ఈ పోటీపై చర్చ మరింత పెరిగింది. ట్రైలర్‌లో భారీ విజువల్స్, గాడ్జిల్లా విధ్వంసం, యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను ఆకట్టుకునేలా కనిపించడంతో సినిమాపై అంతర్జాతీయంగా ఆసక్తి పెరుగుతోంది.

## రూ.200 కోట్ల 'ఇరుముడి' ఓటీటీలోకి..


### రవితేజ బ్లాక్‌బస్టర్ ఎక్కడ, ఎప్పటి నుంచి స్ట్రీమింగ్ అంటే?

ఓటీటీ ప్రేక్షకులకు అదిరిపోయే గుడ్‌న్యూస్. థియేటర్లలో సంచలన విజయాన్ని అందుకున్న మాస్ మహారాజా రవితేజ 'ఇరుముడి' ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఎమోషనల్ డ్రామా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో సత్తా చాటింది. ముఖ్యంగా రవితేజను మాస్ హీరోగా మాత్రమే కాకుండా ఒక బలమైన ఎమోషనల్ నటుడిగా చూపించిన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకుంది. ఇప్పుడు థియేట్రికల్ రన్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ మూవీ.. ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. 'నిన్ను కోరి', 'మజిలీ' వంటి ఎమోషనల్ కథలను తెరకెక్కించిన దర్శకుడు శివ నిర్వాణ.. రవితేజతో 'ఇరుముడి'ని తెరకెక్కించారు. విడుదలైన తొలి రోజు నుంచే ఈ సినిమాకు పాజిటివ్ పబ్లిక్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద వసూళ్లు స్థిరంగా కొనసాగాయి. ఇతర సినిమాల నుంచి పోటీ ఉన్నప్పటికీ.. 'ఇరుముడి' మాత్రం సుదీర్ఘంగా థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకున్నట్లు సమాచారం. రవితేజ కెరీర్‌లో ఈ సినిమా మరో భారీ విజయంగా నిలిచింది. రవితేజ అంటే మాస్, కామెడీ, ఎనర్జిటిక్ యాక్షన్ అనే ఇమేజ్ ప్రేక్షకుల్లో బలంగా ఉంది. అయితే 'ఇరుముడి'లో శివ నిర్వాణ ఆయనలోని మరో కోణాన్ని ప్రేక్షకులకు పరిచయం చేశారు. కుటుంబ బంధాలు, తండ్రీకూతుళ్ల మధ్య అనుబంధం, భావోద్వేగాల చుట్టూ కథను నడిపించిన తీరు ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేసిందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ముఖ్యంగా రవితేజ నటనలోని ఎమోషనల్ షేడ్స్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇప్పుడు ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్‌పై ఆసక్తికరమైన వార్తలు వినిపిస్తున్నాయి. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'ఇరుముడి' డిజిటల్ హక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు.. సెప్టెంబర్ 18 నుంచి ఈ సినిమా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వచ్చే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లోనూ ఒకేసారి అందుబాటులోకి రానున్నట్లు సమాచారం. అయితే స్ట్రీమింగ్ తేదీ, భాషల వివరాలపై నెట్‌ఫ్లిక్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. థియేటర్లలో 'ఇరుముడి'కి ప్రధాన బలంగా నిలిచిన అంశాల్లో రవితేజ నటనతో పాటు చిన్నారి నక్షత్రతో ఆయనకు సంబంధించిన ఎమోషనల్ సన్నివేశాలు కూడా ఉన్నాయి. ఈ సన్నివేశాలు ప్రేక్షకులను కదిలించాయని టాక్ వచ్చింది.

## ఘనంగా 'కళ్యాణం కమనీయం జీవితం' ట్రైలర్ లాంచ్.. ఈ నెల 18న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్!



టాలీవుడ్‌లో ప్రతిభావంతులైన యువ నటీనటులు, కొత్త ఆలోచనలతో వస్తున్న టెక్నీషియన్లను ప్రోత్సహించే చిత్రాలకు ఎల్లప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుంది. ఆ కోవలోనే యూత్ మరియు ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఏకకాలంలో అలరించే సరికొత్త కథాంశంతో ప్రేక్షకుల ముందుకు వస్తోన్న చిత్రం "కళ్యాణం కమనీయం జీవితం". వివిపై మీడియా ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై పైలా ప్రసాద్ రావు, కిషోర్ గుండాల సంయుక్తంగా అత్యున్నత నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని నిర్మించారు. రవి లోకిరెడ్డి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఖాన్ దురాని, సాహితి ఆవంచ జంటగా నటిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఈ నెల 18న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమైంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ రాజవంశీ అత్యంత భారీ స్థాయిలో విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించింది. టాలీవుడ్ ప్రముఖ స్టార్ డైరెక్టర్ వి.వి.వినాయక్, ప్రముఖ నిర్మాతలు కేఎల్ దామోదర ప్రసాద్, ప్రసన్న కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసి సందడి చేశారు. ఈ వేడుకలో చిత్ర బృందం పంచుకున్న ఆసక్తికర విశేషాలు సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చాయి. సమాజంలో నేడు సర్వసాధారణంగా మారుతున్న భార్యాభర్తల బంధాలు, వాటి మధ్యలోకి ఒక మూడో వ్యక్తి ప్రవేశం వల్ల వచ్చే మనస్పర్థలు, ఆ సవాళ్లను ఎదుర్కొంటూ ఆ జంట తమ ప్రేమను, బంధాన్ని ఎలా నిలబెట్టుకున్నారు అనే సున్నితమైన భావోద్వేగాల సమాహారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఎక్కడా అసభ్యతకు తావులేకుండా, కుటుంబం అంతా కలిసి నవ్వుతూ, భావోద్వేగానికి గురవుతూ చూసేలా ఈ క్లీన్ ఫ్యామిలీ అండ్ లవ్ ఎంటర్‌టైనర్‌ను రూపొందించినట్లు మేకర్స్ తెలిపారు. ఈ వేడుకలో నిర్మాత పైలా ప్రసాద్ రావు మాట్లాడుతూ, తాము యూఎస్‌లో సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడినప్పటికీ సినిమాపై ఉన్న మక్కువతో గతంలో '24 కిస్సెస్' చిత్రాన్ని నిర్మించామని, ఇప్పుడు కొత్తవారితో మరింత ఇన్నోవేటివ్ కంటెంట్‌ను ప్రేక్షకులకు అందించాలనే తపనతో ఈ సినిమా చేశామని తెలిపారు. వ్యాపార లెక్కలకంటే మంచి సినిమా తీయాలనే ప్యాషన్‌తో పనిచేశామని, ఈ చిత్రంలోని లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్ ప్రేక్షకులను కచ్చితంగా కదిలిస్తాయని పేర్కొన్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967